ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల ప్రజల భయాలను తొలగించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి ఐపీఎస్ అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.

2. ఎన్నికల కోడ్ నిబంధనలు కేవలం సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా, రిటైరైన అధికారులకు వర్తిస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

3. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధానికి ముగింపు పలకాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్దేశమని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు.

4. సెడాన్ పార్క్ లో భారత్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన మూడో వన్డే మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది.

REV PREZ- IPS

సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల ప్రజల భయాలను తొలగించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి ఐపీఎస్ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. రాష్ట్రపతి భవన్‌లో 2025 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ పోలీస్ సర్వీస్ ప్రొబేషనరీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆమె... సాధారణ ప్రజలకు పోలీస్ అధికారులు, కానిస్టేబుళ్లే ప్రభుత్వ పాలనకు నిజమైన ప్రతీకలని, పోలీస్ వ్యవస్థ

సక్రమంగా పనిచేసినప్పుడే ప్రజలకు మంచి పాలన అందుతుందనే భావన కలుగుతుందని తెలిపారు. పెద్దఎత్తున సీనియర్ అధికారులను నేరుగా సంప్రదించే అవకాశం లేని బలహీన వర్గాల ప్రజల సమస్యలను విని, వారిలో భయాన్ని పోగొట్టాలని సూచించారు. ఒక పోలీసు అధికారి తమ సమస్యలను ఎంతో శ్రద్ధగా, సున్నితత్వంతో విన్నప్పుడు ప్రజలు ఎంతో ధైర్యాన్ని, మానసిక భరోసాని పొందుతారని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

బైట్ ... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

NSD

ECI-MCC

ఎన్నికల కోడ్ నిబంధనలు కేవలం సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా, రిటైరైన అధికారులు, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఇతర వ్యక్తులకూ వర్తిస్తాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ముఖ్య ఎన్నికల అధికారులకు ఈ మేరకు లేఖ రాసింది. వీరంతా రాజకీయ తటస్థత పాటించాలని, ఎన్నికల ప్రచారాలు లేదా కన్వాల్టింగ్‌లో పాల్గొనకూడదని పేర్కొంది. ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గాల్లోని అధికారులను ఎలాంటి అధికారిక సమావేశాలకు పిలవరాదని, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించరాదని స్పష్టం చేసింది. ప్రభుత్వాలచే పూర్తిగా లేదా పాక్షికంగా నిధులు పొందే సంస్థలు, కార్పొరేషన్లు, కమిషన్‌లు, వాటి ఉద్యోగులందరికీ ఈ ఎన్నికల కోడ్ నిబంధనలు వర్తిస్తాయని ఎన్నికల సంఘం వెల్లడించింది.

NSD

SC - WHATSAPP CYBERCRIMES

డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఇతర సైబర్ నేరాలను అరికట్టడానికి తాము తీసుకుంటున్న నివారణ చర్యలపై వివరాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు వాట్సాప్, ఇతర మధ్యవర్తి సంస్థలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 29న జరిగిన విచారణకు సంబంధించి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్

చేసిన ఉత్తర్వుల ప్రకారం.. వాట్సాప్, ఇతర సంస్థలు తమ ప్రతిపాదనలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఐ4Cకి కూడా సమర్పించాలని సూచించింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణ ఈనెల 23కి వాయిదా పడింది. డిజిటల్ అరెస్ట్ మోసాలు జరగడంలో బ్యాంకులు తగిన శ్రద్ధ వహించడంలో విఫలమైతే, బాధితులకు జరిగిన నష్టానికి ఆ సంస్థలే బాధ్యత వహించాలని, నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. అలాగే, డిజిటల్ అరెస్ట్ కేసులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తు వివరాలతో నివేదిక సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను కోర్టు ఆదేశించింది.

NSD

VP - TAMILNADU VISIT

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపు తమిళనాడులోని తూత్తుకుడిలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అలాగే, తాను చదువుకున్న వి.ఓ. చిదంబరం కళాశాల ప్లాటినం జూబ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కూడా ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు.

NSD

MEA

రష్యా-ఉక్రెయిన్ సంక్షోభంపై చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే శాంతి సాధ్యమనే తమ వైఖరిని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలన్నదే నరేంద్రమోదీ ఉద్దేశమని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్, రష్యాలతో భారత్ నిరంతరం చర్చిస్తోందని, నల్ల సముద్రంలో నౌకల భద్రత, ఆహార ధాన్యాలు, ఇంధన ఎగుమతుల వంటి కీలక అంశాలపై పలు సూచనలను ఆ దేశాలతో పంచుకున్నట్లు వెల్లడించారు. తాజాగా మోదీ - ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో మాట్లాడి శాంతి ప్రయత్నాలపై చర్చించారని, అలాగే విదేశాంగ మంత్రి జైశంకర్, రష్యా విదేశాంగ మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు.

బైట్ ... రణధీర్ జైశ్వాల్

హోర్ముజ్ జలసంధి వద్ద నౌకలు, నావికుల రక్షణకు భారత్ కట్టుబడి ఉందని, అమెరికా మధ్యంతర ఎన్నికలు ఆ దేశ అంతర్గత విషయమని పేర్కొన్నారు. ఢాకాలోని పేదరికం నిండిన ప్రాంతాలను చిత్రీకరించి వాటిని న్యూఢిల్లీగా తప్పుగా ప్రచారం చేస్తున్న చైనీస్ వ్లాగర్ల చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. అలాగే బ్రిటన్ అదుపులో ఉన్న భారతీయ నావికుడు కెప్టెన్ అజిత్ పంత్ క్షేమ సమాచారాలపై ఆయన కుటుంబ సభ్యులతో, యూకే అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది.

NSD

BJP - SONIA GANDHI BOOK

కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ తన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' జ్ఞాపకాల పుస్తకం ద్వారా 1984 అల్లర్లపై ప్రజలను తప్పుదారి పట్టించారని భారతీయ జనతా పార్టీ ఆరోపించింది. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ నేత హెచ్.ఎస్. ఫూల్కా మాట్లాడుతూ... తన జ్ఞాపకాల్లో సోనియా గాంధీ అల్లర్ల గురించి తప్పుడు దావాలు చేశారని, ఆమె పేర్కొన్న అంశాలు అధికారిక రికార్డులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసుల్లో తన కుటుంబానికి సోనియా గాంధీ క్లీన్ చిట్ ఇచ్చే ప్రయత్నం చేశారని విమర్శించారు.

NSD

RIJIJU-SAUDI VISIT CONCLUDE

కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సౌదీ అరేబియా పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలను, సహకారాన్ని మరింత బలోపేతం చేసిందని ఆయన తెలిపారు. పర్యటనలో భాగంగా సౌదీ అరేబియా హజ్ , ఉమ్రా మంత్రి తౌ ఫిక్ బిన్ ఫజాన్ అల్-రబియాతో కలిసి రిజిజు 2027 ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై సంతకం చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత్‌కు 1 లక్ష 75 వేల 25 మంది యాత్రికుల కోటా లభించింది. భారతీయ యాత్రికుల కోసం సురక్షితమైన, సజావుగా సాగే హజ్ యాత్ర ఏర్పాట్లపై

ఇరువురు మంత్రులు సమీక్ష జరిపారు. జెడ్డాలో జరిగిన 6వ హజ్ కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్ 2027లో పాల్గొన్న రిజిజు.. జెడ్డాలోని భారత కాన్సుల్ జనరల్ నివాసంలో ప్రవాస భారతీయులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు.

NSD

ODI

సెడాన్ పార్క్ లో భారత్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన మూడో వన్డే మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. వర్షం వల్ల ఆలస్యమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. 40 ఓవర్లకు మ్యాచ్‌ను కుదించి నిర్వహించాలని భావించినప్పటికీ, ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా అంపైర్లు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య మిగిలిన రెండు మ్యాచ్‌లు ఈనెల 13, 15 తేదీలలో టౌరంగ వేదికగా జరగనున్నాయి.

NSD

BISHAL EP-I 10.11.2026

REV PREZ- IPS

President Droupadi Murmu has urged IPS officers to prioritise alleviating the fears of socially or economically weaker individuals who generally lack access to senior officials, and addressing their grievances. Addressing, Probationers of the 2025 batch of Indian Police Service today at Rashtrapati Bhava the President said for the citizens, police officers and constables are symbols of governance. She said, people perceive the governance to be good when the police system functions well. The President said that the People feel immensely supported when a police officer listens to their grievances with sensitivity and attentiveness. The President stated that some of the employees in the system may be more proficient in the use of technology than the senior officers. She advised the officer trainees to not hesitate to learn even from the most junior members of their team. She urged them to encourage public participation and teamwork in their working style. She said that by prioritising the welfare of their team members, they will enhance their capabilities and enthusiasm.

The President said that the police officers would derive a high

level of authority from the laws and rules related to policing. However, they will earn real respect from the people, based on their performance and value system. She said that they should have a sense of commitment to serving citizens rather than a sense of superiority over them. She highlighted the need for police officers to always stay ahead of the criminals who use state-of-the-art technologies.

<><>NITIKA/ANUPAM/1531HRS

BISHAL EP-II 10.11.06

RIJIJU-SAUDI VISIT CONCLUDE

Union Minority Affairs Minister Kiren Rijiju has described his recent visit to Saudi Arabia as productive and meaningful, saying it further strengthened the bonds of friendship and cooperation between the two countries. In a post on X, Mr Rijiju expressed gratitude to the Saudi leadership and people for their warm hospitality. He said India and Saudi Arabia share a strong commitment to the welfare of pilgrims and the successful conduct of Haj 2027. During his visit, Mr Rijiju and Saudi Arabia's Minister of Hajj and Umrah, Tawfiq bin Fawzan Al-Rabiah, signed the Bilateral Haj Agreement for 2027. Under the agreement, India has secured a quota of one lakh 75 thousand and 25 pilgrims. The two ministers also reviewed preparations for Haj 2027 and discussed key operational priorities to ensure a safe, smooth and well-organised pilgrimage for Indian pilgrims. Mr Rijiju arrived in Jeddah on Friday to attend the 6th Haj Conference and Exhibition 2027 and participate in the signing of the bilateral agreement. He also attended an official dinner hosted by the Saudi Minister of Hajj and Umrah. Rijiju also celebrated Diwali with members of the Indian diaspora and distinguished Saudi guests at a dinner hosted by Indian Consul General in Jeddah, Fahad Suri, at his residence.

<><><> VIKAS/IANS/1650

BISHAL EP-I 10/11/26

SC - WHATSAPP CYBERCRIMES

The Supreme Court has asked WhatsApp and other intermediaries to apprise it about their proposed measures to prevent digital arrest scams and related cybercrimes in the country. A bench headed by Chief Justice of India Surya Kant asked WhatsApp and similar intermediaries to simultaneously submit their proposals to the I4C (Indian Cybercrime Coordination Centre). The order regarding it uploaded on the website with regard to the hearing conducted on 29th of last month in a suo motu case titled 'Victims of Digital Arrest Related to Forged Documents', The bench, also comprising Justices Joymalya Bagchi and V Mohana, has listed the plea for further consideration on 23rd of this month. WhatsApp, had told the bench the platform had taken preventive measures, including action

against 9,400 accounts, and would file an affidavit detailing the steps undertaken. The top court, on October 29, had said financial institutions must be held accountable for digital arrest scams and other cyber frauds, emphasising that banks should be required to compensate victims for losses suffered where an investigation establishes that the fraud occurred due to the institution's failure to exercise due diligence. The bench also directed the law enforcement agencies of all states and Union territories to submit reports detailing FIRs registered in digital arrest scam cases and the investigations arising from them.

<<<>>> SANJIO/PTI/1603

BISHAL EP-I 10.11.2026

ECI-MCC

The Election Commission has said that restrictions and prohibitions applicable to serving government employees under the Model Code of Conduct (MCC) will also apply to retired government officials and other individuals engaged in various capacities by State and Union Territory governments. The Commission has written a letter to the Chief Secretaries and Chief Electoral Officers of Goa, Manipur, Punjab, Uttar Pradesh and Uttarakhand in this regard where Assembly elections wil be held next year. The Commission said such individuals must maintain political neutrality and refrain from participating in election campaigns or canvassing. The Commission also said that such individuals shall not summon any election related officer of the constituency or district where elections have been announced, for any official discussions or meetings or hold video conferences with any such officer. The Poll Body added that the provisions of the MCC apply to all organizations, corporations and commissions funded wholly or partially by the Government and their employees. It said, the relevant Conduct Rules, in the States, prohibit the Government servants from taking part in political activities and elections.

<><>ANAND/ANUPAM/1550

BISHAL EP-I 10.11.2026

VP - TAMILNADU VISIT

Vice-President, C P Radhakrishnan, will visit Thoothukudi in Tamil Nadu tomorrow. During the visit, he will attend the 105th Foundation Day celebrations of Tamil Nadu Mercantile Bank Limited. He will also participate in the Platinum Jubilee Alumni Meet of V O Chidambaram College, his alma

mater.

<><>NITIKA/ANUPAM/1541HRS

ISHAL EP-I 10.11.2026

BJP - SONIA GANDHI BOOK

The BJP today accused Senior Congress Leader Sonia Gandhi of misleading the public on 1984 riots through her memoir titled Belonging: A Journey Of Love. Addressing media in New Delhi, BJP Leader HS Phoolka alleged that Mrs Gandhi has made false claims about the riots in her memoir. Mr Phoolka also alleged that claims made by Mrs Gandhi in the memoir are completely contrary to official records. He also alleged that Mrs Gandhi has tried to give her own family a clean chit in the case of Anti Sikh Riots.

BYTE - HS Phoolka

<><>SAMARTH/ANUPAM/1814 HRS

BISHAL EP-I 10.11.06

REV. MEA

India today reiterated that its stance on the Russia-Ukraine conflict has been that peace can only be restored through diplomacy and dialogue. Briefing media this evening in New Delhi, Spokesperson of the Ministry of External Affairs Randhir Jaiswal said, in recent months, Prime Minister Narendra Modi has emphasized that endless war must give way to end of war. He said, keeping this in mind, India has been in continuous talks with both countries, Ukraine and Russia and have shared some of the suggestions with them such as safety of shipping in Black Sea and adressing concerns of grain and energy exports.

Mr Jaiswal said, Yesterday Prime Minister spoke with President Zelenskyy and shared perspectives on the ongoing conflict, its humanitarian aspects and various efforts to restore peace. He said, the Prime Minister reiterated India's firm commitment to contributing in every possible way towards a peaceful resolution. The Spokesperson said, following this, External Affairs Minister spoke with Russian Foreign Minister Lavrov on the ongoing diplomatic initiatives focused on the conflict. He said, on the issue of food corridor, India has exchanged ideas and remains in touch with both sides, as well as other interested parties, to contribute towards return of peace to the region.

On Strait of Hormuz, India continued to call for free and safe

navigation through the Strait of Hormuz. Mr Jaiswal said, India is in touch with all concerned parties to avoid attacks on civilian shipping and seafarers, including vessels under Indian flag and Indian seafarers.

On midterm elections in the US, the MEA Spokesperson said, the mid-term elections are an internal matter of the US. He underlined that the India-United States relationship enjoys strong bipartisan support in the US and India continue to work to further strengthen its Comprehensive Global Strategic Partnership with the US.

On the comments of U.S. Commission on International Religious Freedom USCIRF, Mr Jaiswal said, the USCIRF is a biased and ill-informed organisation with a blatantly political agenda. He said, it is particularly telling that the USCIRF and its Commissioners have consistently chosen to remain silent on attacks on religious places in the US and on the hate crimes and racial abuse targeted at the Indian community in the US. The Spokesperson said, a prejudiced entity can hardly be taken seriously.

On US Foreign Agents Registration Act FARA Filings, Mr Jaiswal said, it is a normal practice in the US for diplomatic missions to engage lobby firms to facilitate outreach and engagement with the US Administration, members of the Congress, and other relevant stakeholders. He said, incidentally, past filing records give ample examples of lobbyists facilitating contacts with US Administration leaders and personnel, so there should be no confusion on this account. The spokesperson said, such engagements are undertaken in accordance with the applicable US laws, including the Foreign Agents Registration Act (FARA), under which the activities of these firms are publicly disclosed. He said, India has been engaging lobby firms in Washington DC since 1948.

New Delhi condemned Chinese vloggers and livestreamers who were filming impoverished neighbourhoods of Dhaka in Bangladesh and falsely presenting the locations as parts of New Delhi, saying such efforts to portray a distorted picture of any country are unfortunate. Mr Jaiswal said, peddling of false narratives only undermines the credibility of the actors involved and those behind them in such an exercise. He urged authorities concerned to take appropriate action against them.

On Capt Pant an Indian sailor currently in UK custody. , Mr Jaiswal said, New Delhi continue to be in touch with the lawyers of Captain Ajit Pant, as also his family. He said, the Indian High Commission has paid several consular visits to check on his well-being. He said, India has also facilitated visits by his wife to meet him and The last such visit took place

on 5th of this month. Mr Jaiswal said, MEA is in touch with the UK High Commission in New Delhi on this particular matter as also with the UK Foreign Office so as to ensure the well-being of Captain Pant.

<><>SUPARNA/ANUPAM/1801

CRICKET:

The third One-Day International between India and New Zealand was abandoned due to rain at Seddon Park today. India had won the toss and elected to bowl in the rain-affected match. The umpires called off the game as persistent showers prevented play, despite preparations for a 40-over contest. India continue to lead the five-match series 2-nil. The remaining two matches will be played in Tauranga on November 13 and 15.